జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

గురువారం 26 జూన్ 2025 | పేజీలు : 10


# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

జిల్లాలో 1,79,371 మంది రైతుల ఖాతాల్లో రూ.260కోట్ల 93 లక్షల రైతు భరోసా నిధులు జమ

ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం

3



# చేయూత పెన్షన్ లపై అవగాహన సదస్సు

చేయూత పెన్షన్ అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, సెర్ప్ రాష్ట్ర (పెన్షన్ )డైరెక్టర్ గోపాల్ రావులు హాజరై చేయూత పెన్షన్లు పై చేయవలసిన వివిధ కార్యక్రమాల పైన పవర్ ప్రజెంటేషన్ ద్వారా మండల పరిషత్ అధికారులకు మరియు మున్సిపల్ ఎం.పి.డి. ఓ లు, ఎం.పీ ఓలు, జిల్లాలోని పంచాయతి సెక్రటరీలు, మున్సిపాల్టీ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లు సెక్షన్ అసిస్టెంట్ శిక్షణ ఇవ్వడం జరిగింది.



# మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత




అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్. జిల్లా ఎస్పీ సమాజాన్ని మానసిక శారీరక ఆర్థికంగా నాశనం చేస్తుందని. ఈ విషపూరిత ధోరణిని రాబోయే తరం నిర్మూలించాలని విద్యార్థులు తమ కుటుంబాలను స్నేహితులను పరిసరాలను డ్రగ్ ఫ్రీగా మార్చే లోకసేవా దిశగా ముందుకు సాగాలన్నారు

# పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తాం

**పర్యాటక రంగం అభివృద్ధికి తెలంగాణలో పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి**

**సోమశిల వెల్‌నెస్ స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టును అద్భుతంగా తీర్చిదిద్దుతాం**

**పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్**

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలసి సోమశిల, అమరగిరి ద్వీపం, ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందోంది



# జిల్లా కలెక్టర్ తో చర్చలు విఫలం జర్నలిస్టుల రిలే దీక్షలు కొనసాగింపు

- జిల్లా కలెక్టర్ తో చర్చలు విఫలం
- చేతులెత్తేసిన అధికార కాంగ్రెస్ మధ్యవర్తులు

**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తమ న్యాయం పరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా మహబూబ్ నగర్ జర్నలిస్టులు ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ స్పష్టం చేశారు. రెండు రోజులు దీక్షలు చేసి, మూడో రోజు జరిగిన దీక్ష శిబిరానికి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తరపున టిపిసిసి ప్రతినిధి వినోద్ కుమార్, మూడ ఛైర్మెన్ లక్ష్మణ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి తదితరులు జర్నలిస్ట్ నాయకులతో సంప్రదింపులు జరిపారు. తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యేతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. అయితే సమస్యలు పరిష్కారం కోసం స్పష్టమైన హామీ అధికారుల నుండి వచ్చిన తర్వాతే దీక్ష విరమిస్తామని పట్టు పట్టడంతో విధిలేక కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ని బుధ వారం సాయంత్రం ఫెడరేషన్ నాయకులు చర్చలు జరిపారు. ఇందుకు కాంగ్రెస్ నాయకులు మధ్యవర్తులుగా ఉన్నారు. అయితే జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమస్యలపై సానుకూలంగా పరిష్కరించి స్పందించకపోగా ప్రత్యేక విచారణ చేస్తామని చెప్పడం వెనుక కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వీరన్న పేట, దివిటిపల్లి , ఎస్వీఎస్ గుట్ట మీద ఇచ్చిన ఇండ్లు ఇండ్ల పట్టాలు విచారణ




చేస్తున్నామని దారిద్ర రేఖ దిగువన రాని వారివి, పరిమితి మించి నిర్మించిన ఇండ్లను తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్ట్ లతో పాటు ప్రజలకు ఇచ్చిన పట్టాలు అన్ని విచారణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎక్కడ ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాని జర్నలిస్టులు కూడా పెద్ద సంఖ్యలో ఉద్యమానికి మద్దతు పలకాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లా కలెక్టర్ తో చర్చలు జరిపిన వారిలో టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండి విజయకుమార్,జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్, కటిక రవీందర్, జిల్లా కార్యదర్శి గోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పసుపుల, శ్రీనివాస్, సామ్యూల్ సుందర్ చారి, ఎంవి రమణ, ప్రజాపక్షం స్టాఫ్ రిపోర్టర్ ఐల మౌని శేఖర్ , రవీందర్ గౌడ్, సుదర్శన్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**కోరుట్ల :** పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారంజిల్లా ఎస్పీ కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి,రికార్డ్ లను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు ,ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సిఐ సురేష్ బాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని,సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కలను నాటారు..ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు ,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి.ఐ సురేష్ బాబు ఎస్సై లు శ్రీకాంత్, శ్యామ్ రాజ్,నవీన్,రామచంద్రం, సుప్రియ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బార్ కౌన్సిల్ చైర్మన్‌ను సన్మానించిన నోటరీ అడ్వకేట్ల సంఘం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నోటరీ అడ్వకేట్ లకు బార్ కౌన్సిల్ అండగా నిలుస్తుందని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గంజి యాదగిరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హై కోర్టులోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ కే. సునీల్ గౌడ్, కార్యదర్శి వి.నాగలక్ష్మి లను కలిసారు. కృతజ్ఞతాపూర్వకంగా ముగ్గురిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రాక్టీస్ చేస్తున్న నాలుగువేల మంది నోటరీ అడ్వకేట్ల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని అన్నారు. కొద్దిరోజుల క్రితం తాము వినతిపత్ర రూపంలో పలు సమస్యలను బార్ కౌన్సిల్ కు సమర్పించడం జరిగిందని అన్నారు. అందుకు సమ్మతించి తమకు న్యాయం చేసిన బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శిలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. భవిష్యత్తులో కూడా బార్ కౌన్సిల్ తమకు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నామని గంజి యాదగిరి అన్నారు.ఈ కార్యక్రమంలో నోటరీ అడ్వకేట్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోలి దేవేందర్ బాబు, కార్యదర్శి మాయబ్రహ్మ నరసింహ, కోశాధికారి ఏబి.నర్సింగ్ రావు, కార్యవర్గ సభ్యులు కే మురళీధర్, ఎం.ఎం.బేగ్, కే.నరసింహారావు, కుమనన్ బలరాం, ఎం.వెంకటేశ్వర్లు, పి సతీష్, సుదర్శన్ చారి, కే. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్ :** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్ లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఉంటూ పాఠశాలలో వి ద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆకాంక్షించారు. తెలం గాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో

## నాటు సారా స్థావరాలపై దాడులు

**ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి**



**కల్వకుర్తి జూన్ 25 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని వంగూర్ మండలం తిరుమల గిరి తండా,తిప్పారెడ్డి పల్లి తండా, జాజాల తండా,రంగాపూర్ తండా లలో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్, కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెనకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది రఘు,నార్య, భీమమ్మ, పరశురామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి

**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశు భ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం మండలం కేంద్రంలోని అర్హులైన లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల పనులనుపరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా బేస్మెంట్ లెవెల్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

జిల్లాలో 1,79,371 మంది రైతుల ఖాతాల్లో రూ.260కోట్ల 93 లక్షల రైతు భరోసా నిధులు జమ

ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్25:**రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు.సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 25 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు 1, 79,371 మంది రైతుల ఖాతాల్లో రూ.260 కోట్ల 93 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 25 మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 183500 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 262 కోట్ల 19 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 179371 మంది రైతులకు 260 కోట్ల 93 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.గుండుమాల్ మండలంలో 7502 మంది రైతులకు 9 కోట్ల 6 లక్షల రూ.లు,కోస్గి మండలంలో 11991 మంది రైతులకు 14 కోట్ల 55 లక్షల రూ.లు, కొత్తపల్లి మండలంలో 7107 మంది రైతులకు 8 కోట్ల 27 లక్షలు, మద్దూరు మండలంలో 15072 మంది రైతులకు 17 కోట్ల 56 లక్షల రూ.లు, కృష్ణ మండలంలో 8821 మంది రైతులకు 19 కోట్ల 41 లక్షల రూ.లు, మాగనూరు మండలంలో 9888 మంది రైతులకు 18 కోట్ల 67 లక్షల రూ.లు, మక్తల్ మండలంలో 22302 మంది రైతులకు 38 కోట్ల 9 లక్షల రూ.లు, నర్వ మండలంలో 13849 మంది రైతులకు 23 కోట్ల 54 లక్షల రూ.లు, ఉట్కూరు మండలంలో 18902దమంది రైతులకు 31 కోట్ల 32 లక్షల రూపాయలు, దామరగిద్ద మండలము లో 18917 మంది రైతులకు 24 కోట్ల 11 లక్షల రూపాయలు , ధన్వాడ మండలం 11118 మంది రైతులకు 13 కోట్ల 30 లక్షల రూపాయలు, మరికల్ మండలం లో 13632 మంది రైతులకు 18 కోట్ల 67 లక్షల రూపాయలు,నారాయణపేట మండలంలో 20271 మంది రైతులకు 24 కోట్ల 33 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లా లోని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

...జిల్లా పోలీస్ బృందం

-కొడ్గల్ పాఠశాల లో సురక్ష పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అవగాహన



**జడ్చర్ల : జూన్ 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వింటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పోలీస్ కళాబృందం విద్యార్థులకు సూచించారు బుధవారం రోజు నియోజకవర్గం లో జడ్చర్ల మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో సురక్ష పోలీస్ కళాబృందం వారు పాఠశాల మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థులకు సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవాలన్నారు. మాదకద్రవ్యాల నిరోధక చట్టం, వివిధ చట్టాల ప్రాముఖ్యత, సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ క్రైమ్, క్రమశిక్షణ మరియు భవిష్యత్ లక్ష్యాలపై ముఖ్య అంశాలను వివరించారు. విద్యార్థులు చట్టాలను గౌరవించడం, మాదకద్రవ్యాల దూరంగా ఉండటం, సెల్‌ఫోన్లను సక్రమంగా వినియోగించడం, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులకే మంచి భవిష్యత్తు ఉంటుందని పోలీసులు తెలియజేశారు. విద్యార్థులు సరైన వహించాలని సూచించారు. ఏఎస్ఐ విష్ణు పోలీస్ కళాబృందం రాములు వరప్రసాద్ జగదీష్ శివరాములు బాల్ రాజ్ కృష్ణయ్య ఉపాధ్యాయులు షహీనా పర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, ఉమాదేవి, స్లీవారెడ్డి, శశిధర్, అనసూయ, కర్ణాకర్, గోవర్ధన్, శ్రీనివాసులుశెట్టి, ఆంజనేయులు, మల్లికార్జున్, కృష్ణ, అంజలీదేవి, తాహేర్, రవికుమార్, అశోక్, స్ఫూర్తి, లావణ్య మరియు విద్యార్థులు పోలీస్ శాఖ అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ గా న రేష్ బాబు..



దేవరకద్ర 25 ప్రజా జ్యోతి దేవరకద్ర మున్సిపాలిటీలో కమిషనర్ గా నాగర్ కర్నూల్ గ్రేడ్ 2 నుంచి సురేష్ బాబు దేవరకద్ర బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు. నూతన కమిషనర్ నరేష్ బాబు గురువారము పదవి బాధ్యతలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా పనిచేసిన లక్ష్మారెడ్డి మళ్లీ జడ్చర్లకు వెళ్లినట్లు అధికారులు చెప్పారు.

## యువత యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్25:**నేటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకాన్ని నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ముఖ్యంగా యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం డీ డబ్ల్యు ఓ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో కలెక్టరేట్, పోలీస్, ప్రెస్, డీ.డబ్ల్యు.ఓ మొత్తం నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ, అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. అనంతరం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా కలెక్టరేట్ పోలీస్ టీం ల మధ్య ప్రారంభ మ్యాచ్ ను ఎస్పీ, అదనపు కలెక్టర్ టాస్ వేసి ప్రారంభింపజేశారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 91 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. 92 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కలెక్టరేట్ జట్టు 7 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత ప్రెస్, డీ.డబ్ల్యు.ఓ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ టీమ్ నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఏకంగా 148 పరుగుల భారీ లక్ష్యాన్ని విధించగా, డీ.డబ్ల్యు.ఓ జట్టు కేవలం 76 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. చివరగా మొదటి మ్యాచ్ లో గెలిచిన పోలీస్ జట్టు, రెండో మ్యాచ్ లో గెలిచిన ప్రెస్ జట్టు తుది పోరులో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ జట్టు పది ఓవర్లలో 49 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పోలీస్ జట్టు ముందు ఉంచింది. అయితే పోలీస్ జట్టు 5 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి విజయాన్ని సొంతం చేసుకుంది. గెలుపొందిన విన్నర్, రన్నర్ జట్లకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిపిఆర్ఓ ఎం.ఏ. రషీద్ కప్ లను అందజేసి ఇరు జట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ, డి వై ఎస్ ఓ వెంకటేష్, స్థానిక ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్, పోలీసు, డిడబ్ల్యుఓ, మీడియా మిత్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయి

- సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టును అద్భుతంగా తీర్చిదిద్దుతాం :మంత్రి జూపల్లి కృష్ణారావు
- స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరుతో కలసి సోమశిల, అమరగిరి ద్వీపం, ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి



**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా మంత్రి జూపల్లి సోమశిల, అమరగిరి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నార్లాపూర్ రిజర్వాయర్, కొల్లాపూర్ లోని మాధవస్వామి ఆలయం, జెటప్రోలు మదనగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి జూపల్లి వెంట పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, కలెక్టర్ బదావత్ సంతోష్, ఇతర అధికారులు ఉన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరీస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళ్తామని, ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరీస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, మల్లేశ్వరం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. క్లస్టర్ 1: ఈగలపెంట అరైవల్ జోన్, ఈగలపెంట విహార యాత్ర, ఈగలపెంట రివర్ క్రూయిజ్, చెంచు ట్రైబల్ ఎక్స్పీరియన్స్,లక్లస్టర్ 2: సోమశిల వెల్నెస్ అండ్ స్పిరిచ్యువల్ రిట్రీట్ ఉంటాయని అన్నారు. సోమశిలలో బోటింగ్ జెట్టి, అమరగిరి ద్వీపంలో బోటింగ్ జెట్టి, కాటేజీలు, స్విమ్మింగ్ పూల్, కేఫ్టీరియా, స్పా, వెల్ నెస్ సెంటర్, ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్, ఇతర సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# ఐజ మండల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యంతో కుమ్మకు అయినా ఐజ మండల ఎంఈఓ

- డిఇఓ మాటను కూడా లెక్క చేయని ఎంఈఓ
- పదవ తరగతి విద్యార్థుల బోనఫైడ్ రాయడానికి 2000 వసూలు
- పట్టపగలే నడిరోడ్డు మీద శ్రీ కృష్ణవేణి ప్రయివేట్ స్కూల్ యజమాని పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు అమ్ముతూ ఉంటే ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** ఐజ మండల కేంద్రంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యంతో కుమ్మకైన ఎంఈఓ ఐజ మండలం ఎంఈఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలి.బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ బుధవారం అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేటు హైస్కూల్ కు సంబంధించిన యజమాని స్కూలుకు పక్కనే ఫేక్ సర్టిఫికెట్ పేరు మీద బుక్ సెంటర్ ను ఓపెన్ చేసుకొని పట్టపగలే నడిరోడ్డు మీద బుక్కులు అమ్ము తు ఉంటే మేము వెళ్లి పట్టించి డీఈఓ కి ఫోన్ చేయడం జరిగింది. బుక్స్ ను సీజ్ చేయమని చెబితే ఎంఈఓ,డీఈవో ఆదేశాలు కూడా లెక్క చేయకపోవడం అంటే దీనిని ఏమనాలి అని అన్నారు.ఎంఈఓ మాట్లాడుతూ..నాకు ప్రొటెక్షన్ ఇస్తే వస్తాను అనడం విడ్డురంగా ఉంది. అడ్డంగా దొరికిన కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఇది విద్యా వ్యవస్థకు సిగ్గుచేటు.అధికారులే ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తే ప్రభుత్వ బడులు ఏంకావాలి అని అన్నారు.ఐజ మండలం శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం నడి బజార్లో పెట్టి పాఠ్య పుస్తకాలు అమ్మిన యాజమాన్యం ఈ విషయంపై జిల్లా విద్యాధికారి చర్యలు తీసుకోమని ఎంఈఓ కు తెలుపగా చర్యలు తీసుకోని విద్యాధికారి బుక్స్ స్కూల్ కు 40 మీటర్ల దూరంలో ఒక షాప్ ఏర్పాటు చేసుకొని అమ్ముతున్న యాజమాన్యం డీఈవో ఆదేశాలు భేఖాతరు చేసిన ఎంఈఓ బోనఫైడ్,టీసిలకు 10వ తరగతి విద్యార్థులకు 2000/-వరకు వసూలు ఫీజులు ఇష్టం సారంగా పెంచిన యాజమాన్యం 10 వ తరగతి 2024-25 లో 28000/- ఫీజు ఉంటే 2025-26 విద్యా సంవత్సరం లో 34000/- వరకు పెంపు.తక్షణమే ప్రవేటు స్కూల్ ల పైన కఠినమైన చర్యలు తీసుకొని స్కూల్ ల యొక్క అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో రాజు,వీరేష్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 243 కోట్ల 46 లక్షల 85 వేల రూ.లు రైతు భరోసా నిధులు జమ

**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** జిల్లాలోని 2,15,148 మంది రైతులకు 243 కోట్ల 46 లక్షల 85 వేల రూపాయలు రైతు భరోసా నిధులు బుధవారం వరకు రైతుల ఖాతాల్లో జమ కావడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు ఉపయోగపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు వినియోగాయానికి అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.


## తుపాకీతండాలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్25: మద్దూరు మండలం తుపాకీ తండాకు చెందిన కేతవత్ సురేష్ 18 సంవత్సరాలు కడుపు నొప్పి భరించలేక నిన్న తేదీ 24.6.2025 రోజున చిన్నాన్న యొక్క ఇంటిలో చున్నీతో ఉరివేసుకుని చనిపోయినాడు.తండ్రి కేతావత్ లింబ్యా నాయక్ నాయక్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,పోస్టుమార్టం గురించి శవమును మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## నీటి పారుదల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

-చిన్నోనిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలంటూ మంత్రి కి వినతి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు బుధవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రబీ సీజన్ నాటికి లింకు కెనాల్ ద్వారా చిన్నోనిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని అలంపూర్ మండలంలోని బుక్కాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు కొత్త మోటర్లు,పంపుసెట్లు ఊట్కూర్, క్యాతూరు గుందిమల్ల, అలంపూర్ లలోని లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను మెయింటెనెన్స్ చేయాలని వచ్చే రబి సీజన్ నాటికి మోటార్లను రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు మంత్రి సానుకూలంగా స్పందించారు.

# పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తాం





పర్యాటక రంగం అభివృద్ధికి తెలంగాణలో పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి

సోమశిల వెల్‌నెస్ స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టును అద్భుతంగా తీర్చిదిద్దుతాం

పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్

**నాగర్ కర్నూల్ జూన్ 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు కలెక్టర్ బదావత్ సంతోష్, తో కలసి సోమశిల, అమరగిరి ద్వీపం, ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా మంత్రి జూపల్లి సోమశిల, అమరగిరి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నార్లాపూర్ రిజర్వాయర్, కొల్లాపూర్ లోని మాధవస్వామి ఆలయం, జెటప్రోలు మదనగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి జూపల్లి వెంట పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, కలెక్టర్ బదావత్ సంతోష్, ఇతర అధికారులు ఉన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళ్తామని, ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, మల్లేశ్వరం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. క్లస్టర్ 1: ఈగలపెంట అరైవల్ జోన్, ఈగలపెంట విహార యాత్ర, ఈగలపెంట రివర్ క్రూయిజ్, చెంచు ట్రైబల్ ఎక్స్పీరియన్స్, క్లస్టర్ 2: సోమశిల వెల్నెస్ అండ్ స్పిరిచ్యువల్ రిట్రీట్ ఉంటాయని అన్నారు. సోమశిలలో బోటింగ్ జెట్టి, అమరగిరి ద్వీపంలో బోటింగ్ జెట్టి, కాటేజీలు, స్విమ్మింగ్ పూల్, కేఫ్టీరియా, స్పా, వెల్ నెస్ సెంటర్, ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్, ఇతర సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# నాది కానీ బంగారం నాకొద్దు : వడ్డేమాన్ చెన్నమ్మ



**జూన్ 25 ప్రజా జ్యోతి వనపర్తి జిల్లా** చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన వడ్డేమాన్ చెన్నమ్మ వైఫ్ ఆఫ్ బాలస్వామి సోమవారం నాడు దాదాపుగా సమయం4:25 నిమిషాలు జటప్రోలు యూనియన్ బ్యాంకు వెళ్లగా ఎవరిదో బంగారు గొలుసు మూడు తులాలు దొరకడం జరిగింది అట్టి బంగారాన్ని బ్యాంకు అధికారులకు లకు తెలుపగా వారు విచారించి గూడెం గ్రామానికి చెందిన గంగాధర్ దంపతులదిగాని తెలిసినది. ఈరోజు దొరికిన వారి సమక్షంలో బ్యాంకు వారు తిరిగి పోగొట్టుకున్న సొమ్మును గంగాధర్ దంపతులకు అందివ్వడం జరిగింది చెన్నమ్మ మాట్లాడుతూ నాది కాని బంగారం ఎంతటి విలువైనదైన నాకు వద్దని చెప్పారు తన మంచి మనసును బ్యాంకు వారు అభినందించారు బంగారం వడ్డేమాన్ చెన్నమ్మ చేతుల మీద నుండి గంగాధర్ దంపతులకు అందజేశారు ఇందులో భాగంగా విష్ణు బాలస్వామి లక్ష్మణ్ భారతి నంద కిషోర్ బ్యాంకు మేనేజర్ ఉన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ



**అడ్డాకుల, జూన్ 25 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 240 బ్యాగులు, 4850 నోటు పుస్తకాలను మేనేజర్ రామేశ్వర్ రావు, ఎం.ఈ.ఓ కురుమూర్తి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యం వల్ల ఖాతాదారునికి వేల రూపాయల నష్టం



**-యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఖాతాదారుడు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 25 (ప్రజా జ్యోతి): ఈనెల** 16న వేల రూపాయల యూనియన్ బ్యాంకు సంబంధించిన చెక్కును తన యూనియన్ బ్యాంక్ అకౌంట్ లో వేసేందుకు డిపాజిట్ చేయగా అధికారుల నిర్లక్ష్యం వల్ల డిపాజిట్ కాకపోవడంతో మఖ్తల్ యూనియన్ బ్యాంక్ ఖాతాదారునికి దాదాపు వేల రూపాయల జరిమానా పడిన సంఘటన మఖ్తల్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. ఖాతాదారుని కథనం ప్రకారం: జూన్ 16న 33 వేల రూపాయల చెక్కును తన అకౌంట్లో డిపాజిట్ డిపాజిట్ చేసేందుకు నిన్నటికి పది రోజులు గడుస్తున్న అకౌంట్లో డిపాజిట్ కాకపోవడంతో ఖాతాదారుడు బుధవారం ఉదయం బ్యాంకుకు వెళ్లి తన ఖాతాలో చెక్కును ఎందుకు జమ చేయలేదని అడగగా నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో ఖాతాదారుడు మెయిల్ ద్వారా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇతర కిస్తులు చెల్లింపు కోసమని యునియన్ బ్యాంకులో ఖాతా దారుడైన భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి 33 వేల రూపాయల విలువైన చెక్కుని తన ఖాతాలో జమ చేయాలని మఖ్తల్ పట్టణంలోని యూనియన్ బ్యాంకులో దాఖలు చేయడం జరిగిందని అయితే చెక్కు జమ కాకపోవడంతో తన ఖాతాలో డబ్బులు లేకపోవడం వల్ల సరైన సమయానికి కిస్తులు చెల్లింపులు జరగనందున మీరు గడువులోపు కిస్తూ డబ్బులు చెల్లించకపోవడంతో కిస్తూ డబ్బులతో పాటు జరిమానాతో డబ్బులు చెల్లించాలని ఫోన్ రావడంతో ఒక్కసారిగా షాక్ గురైన ఖాతాదారుడు భాస్కర్ రెడ్డి బుధవారం ఉదయం బ్యాంకు కు వెళ్లి సిబ్బందిని అడగగా నెట్వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని చెప్పడంతో ఖాతాదారుడు నేను చెక్కును డిపాజిట్ చేసి పది రోజులు గడుస్తున్న ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా మళ్లీ నేను బ్యాంకుకు వచ్చి అడుగుతుంటే వీలైతే నీకు చేక్కును తీసుకెళ్ళు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఏంటని ఖాతాదారునికి బ్యాంక్ సిబ్బందికి ఇద్దరు మధ్యన గోడవ చోటుచేసుకుంది. దీంతో ఖాతాదారుడు యూనియన్ బ్యాంకు ఖాతా దార్లపై నిర్లక్ష్యంగా దురుసుగా ప్రవర్తించినందుకు సిబ్బందిపై, బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత






**ఈ పోరాటం విద్యార్థుల నుంచి ప్రారంభమవాలి**
**జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 25:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్. జిల్లా ఎస్పీ సమాజాన్ని మానసిక శారీరక ఆర్థికంగా నాశనం చేస్తుందని. ఈ విషపూరిత ధోరణిని రాబోయే తరం నిర్మూలించాలని విద్యార్థులు తమ కుటుంబాలను స్నేహితులను పరిసరాలను డ్రగ్ ఫ్రీగా మార్చే లోకసేవా దిశగా ముందుకు సాగాలన్నారు మాదకద్రవ్యాల వాడకాన్ని నేరంగా కాకుండా మానవతా సమస్యగా చూచి, దానిపై చైతన్యం కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరిస్తేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుంది అని తెలిపారు. అలాగే డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె అన్నారు.కార్యక్రమంలో మాదకద్రవ్యాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, వాటిని యువతలో చైతన్యం కలిగించేలా రూపొందించారని తెలిపారు. పాఠశాల కళాశాల స్థాయిలో ఈ తరహా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు. డాక్టర్ కె ప్రవీణ్ .ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్. బి.డబ్ల్యు.ఓ. జరీనా.డీసీఆర్బీ డీఎస్పీ రమణ రెడ్డి.రూరల్ సీఐ గాంధీనాయక్ ఐటీ కోర్ టీం ఇంచార్జ్ ఎస్ఐ రాఘవేందర్. పోలీస్ అధికారులు యూనివర్సిటీ అధ్యాపకులు. వారి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై,యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**డీఎస్పీ వెంకట్ రెడ్డి**




**కల్వకుర్తి, జూన్ 25 (ప్రజా జ్యోతి):** యువత మత్తుకు బానిసై, జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో బుధవారం వై.ఆర్.ఎం డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల, గంజాయి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి,మద్యానికి అలవాటు పడిన,భవిష్యత్తు అనేది లేకుండా పోతుందని,యువత మంచి విద్యతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి మరియు మత్తు పదార్థాలను సరదాగా మొదలుపెట్టి అలవాటుగా మారి బానిసగా తయారై యువత తన యొక్క జీవితాన్ని నాశనం చేసుకోవడం జరుగుతున్నది, కావున యువత మత్తులో చిత్తు కాకూడదని తన యొక్క బంగారు భవిష్యత్తును సమాజం వైపు అడుగులు వేయాలని తెలియజేసినారు.అలాగే విద్యార్థులకు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి సే నో టు డ్రగ్ అండ్ సే ఎస్ టు లైఫ్ అనే నినాదనిచ్చారు. అనంతరం యాంటీ డ్రగ్ పోస్టర్స్ ను విడుదల చేశారు. కార్యక్రమంలో ట్రైని ఎస్సై గిరి మనోహర్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపల్ సదానందం గౌడ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి,అధ్యాపక బృందం, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు%.

# జిల్లా కలెక్టర్,ఆర్డీఓ పై కేసు నమోదు చేయనున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**-59ఉపకులాలకు అన్యాయం**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** ఏలాంటి విచారణ చేపట్టకుండా మదాసి, మదారీకుర్వ సర్టిఫికెట్లు మంజూరుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ పై,గద్వాల ఆర్డీఓ అందుకు సహకారం అందించిన వారీ పై ఎస్సీ,ఎస్టీ ద్వారా కేసు నమోదు చెయ్యాలని లిఖితపూర్వకంగా గురువారం గద్వాల టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేయబోతున్నాము. ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు మాట్లాడుతూ..గద్వాల కలెక్టర్ తప్పుడు నిర్ణయం ఎస్సీలోని 59 కులాలకు తీరని అన్యాయం,కోర్టు కేసును సాకుగా చూపి బీసీ కురవలకు ఎస్సీ సర్టిఫికెట్ ఎట్లా ఇస్తారు తక్షణమే బుధవారం మంజూరు చేసిన సర్టిఫికెట్లు రద్దు చెయ్యాలి.కోర్ట్ నోటీసులు అందిన వెంటనే తప్పుడు ధృవీకరణ కోసం కోర్ట్ కు వెళ్లిన వ్యక్తులు వీరు ఎస్సీ జాబితాలో ఉన్నా మదాసీ,మదారి కుర్వలు కాదు,బీసీ కురువ అని కచ్చితమైన నివేదిక సమర్పించిన ట్రైతే కోర్ట్ ఆదేశాలు జారీ చేసేది కాదు.గురువారం అధికారుల పై కంప్లైంట్ వెయ్యడానికి అవకాశం ఉండేది కాదేమో అదికారులు తమ తప్పిదాన్ని కప్పి పుచుకొనేందుకు ఎస్సీ లకు అన్యాయం చేస్తారా ఎలెక్షన్ కోడ్ సమయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు జీవో ఇవ్వడంతో ఎస్ సి జాబితాలో ఉన్నా 59 కులాలకు నేడు తీరని అన్యాయం జరుగుతుంది ఈ విషయం పై అనేక సందర్భాలలో జిల్లా కలెక్టర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాం,ఇట్టి ఫిర్యాదులపై స్పందించి ఇప్పటి ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్ళి ఉంటే ఎస్సీ సామాజిక వర్గాలకు న్యాయం జరిగి ఉండేది.కానీ కలెక్టర్ దళిత సంఘాల నాయకులకు



మీరు కోర్ట్ కు వెళ్ళండి అనీ చెప్పడం వరకే పరిమితం అయ్యారు కానీ,ఇట్టి విషయంపై సరైన దృష్టి సారించక పోవడంతో నే ఇద్దరు బీసీ కురువలకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా కొత్తగా వచ్చిన ఆర్డీఓ తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు మజురు చెయ్యడం జరిగింది.ఇదీ ముమ్మాటికీ జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం,తప్పుడు నిర్ణయం తప్పా మరొకటి లేదు.కాబట్టీ తప్పుడు సర్టిఫికెట్లు పొందిన వ్యక్తులపై అలాగే అందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ తో పాటు ఏలాంటి విచారణ చేపట్టకుండా తప్పుడు సర్టిఫికేట్ మంజూరు చేసిన ఆర్డీఓ సహకరించిన అధికారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని గురువారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తాం.అందుకు జిల్లాలో దళిత సామాజిక వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుచున్నాము. వి.రాజు మాదిగ ఐజ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంఎస్పి జిల్లా కన్వీనర్ జోగులాంబ గద్వాల జిల్లా.కొంకల భీమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కొమ్మ వారీ మస్తాన్ మాదిగలు పిలుపునిచ్చారు.

# చేయూత పెన్షన్ లపై అవగాహన సదస్సు



**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** చేయూత పెన్షన్ అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, సెర్ఫ్ రాష్ట్ర (పెన్షన్ )డైరెక్టర్ గోపాల్ రావులు హాజరై చేయూత పెన్షన్లు పై చేయవలసిన వివిధ కార్యక్రమాల పైన పవర్ ప్రజెంటేషన్ ద్వారా మండల పరిషత్ అధికారులకు మరియు మున్సిపల్ ఎం.పి.డి. ఓ లు, ఎం.పీ ఓలు, జిల్లాలోని పంచాయతి సెక్రటరీలు, మున్సిపాల్టీ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లు సెక్షన్ అసిస్టెంట్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా భర్త చనిపోతే భార్యలకు వృద్ధాప్య పెన్షన్, వలసపోయిన వారు 3 నెలల నుంచి పెన్షన్ తీసుకొనని వారు, చనిపోయిన వారు ఉంటే వెరిఫికేషన్ చేసి తొలగించాలని, మున్సిపాలిటీలలో ఒక సంవత్సరం పైగా బ్యాంక్ ఖాతాల నుండి పెన్షన్ డ్రా చేయని వారు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అంశాలపై జిల్లాలో ఇప్పటివరకు పెండింగ్ ఉన్నటువంటి అన్ని కూడా వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జూలై నుంచి పేస్ క్యాప్చరింగ్ ద్వారా పెన్షన్ల పంపిణీకి చేయుటకు కొత్త యాప్ ఇవ్వడానికి పరిశీలన జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ మున్సిపాలిటీ లలో పారిశుధ్యం,డ్రైన్ లు క్లీనింగ్ తదితర పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.ఓపెన్ ప్లాట్ లలో చెత్త తొలగించాలని అన్నారు. డెంగ్యూ కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 లో జిల్లాలోని గ్రామాలు ర్యాంకింగ్ మెరుగు పరచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు1000 మార్కులు జిల్లాకు కేటాయించినట్లు తెలిపారు.పౌరుల ఫీడ్ బ్యాక్ 100 మార్కులు,సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ 240 మార్క్ లు, ప్లాట్ల పరిశీలన 120 మార్కులు, గ్రామాల ప్రత్యక్ష పరిశీలన కు 540 మార్కులకు సర్వే జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో జరిగే ప్రత్యక్ష పరిశీలనలో 540 మార్కులకు 100% మార్కులు పొందెల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఓ డి ఎఫ్ ం మోడల్ గ్రామాలకు పారామీటర్ లపై, వ్యక్తిగత మరుగు దొడ్లు, తడి,పొడి చెత్త, ఇంకుడు గుంతలు, ఐ ఈ సీ కార్యక్రమాలు, గ్రామం మొత్తం పరిశీలన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# పంచాయతీల ప్రగతిపై పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్




**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** పంచాయతీల ప్రగతి పై పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్దఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ, అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఎం.పి.డి. ఓ లు,ఎం.పి. ఓ.లు,పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 2023-24 సంవత్సరం లో గ్రామ పంచాయతీ లలో జరిగిన అభివృద్ధి, ప్రగతి పై పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ,అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 2023-24 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తొమ్మిది థీమ్ ల పై పేదరికం లేని, పంచాయతీల్లో జీవనోపాదుల పెంపు, ఆరోగ్యకరమైన పంచాయతీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు వున్న పంచాయతీ, పచ్చదనం,పరిశుభ్రత పంచాయతీ,పంచాయతీ స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజికంగా న్యాయం, సామాజికంగా భద్రత, సుపరిపాలన తో పంచాయతీ, మహిళా స్నేహ పూర్వక పంచాయతీ 9 థీమ్ లలో సూచికలలో సంబంధిత శాఖల నుండి డేటా సేకరణ, ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించి మండల అధికారుల నుండి జులై 15 లోగా డేటా సేకరణ చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్లోడ్ చేసిన డేటా మండల అధికారుల లాగిన్ కు పంపడం జరుగుతుందని, మండల అధికారులు డేటా ను పరిశీలన చేసి పంచాయతీ కార్యదర్శులకు ఖచ్చితమైన డేటా అప్లోడ్ చేసేలా డేటా లో సవరణ ఉంటే తెలియచేయాలని అన్నారు. మండల స్థాయి అధికారుల వెరిఫికేషన్ తర్వాత జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ సి.ఈ. ఓ కు పంపించడం జరుగుతుందని అన్నారు.జిల్లా అధికారులు పరిశీలించిన తర్వాత రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం గ్రామాల ప్రగతి లో తెలంగాణ రాష్ట్రం గుజరాత్ తర్వాత దేశంలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. జి.పి.లు ఏ ం కేటగిరి లో ఉండే విధంగా ఉంటే జి పి ల ప్రగతి లో జిల్లా,రాష్ట్రం ముందు వరుసలో వుంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని మార్క్ ఔట్ గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.అర్.డి. ఓ నర్సింహులు, జడ్.పి.సి. ఈ. ఓ వెంకటరెడ్డి,డి.పి. ఓ పార్థ సారథి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు యజమానులకు మెరుగైన సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం ద్వారా వాహన దారులకు, యజమానులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ ఉప రవాణా కమిషనర్( డిటిసి ) కార్యాలయం ను సందర్శించారు. డ్రైవింగ్ ట్రాక్ ను పరిశీలించారు. డ్రైవింగ్ ట్రాక్ ను ఆధునీకరణ చేయాలని సూచించారు. జప్తు చేసిన వాహనాలు పరిశీలించి వాటిని ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తు దారులు వేచి ఉండు గది ని సందర్శించారు. అక్కడ వివిధ పనులకు వచ్చిన దరఖాస్తు దారులతో ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం లో సేవలు గురించి తెలుసుకున్నారు. అనంతరం రవాణా శాఖ అధికారులతో స్కూల్ బస్సుల ఫిట్ నెస్ జారీ, తనిఖీలు, కేసుల వివరాలు సమీక్షించి తనిఖీ లు నిర్వహించాలని, ఫిట్ నెస్ లేని వాహనాల పై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం. కిషన్,అర్. టి. ఓ రఘు కుమార్, ఎం.వి. ఐ వాసుదేవ రావు తదితరులు ఉన్నారు.

## సర్కారు బడికి స్నేహ ఫౌండేషన్ చేయూత

**-మూడు లక్షల విలువగల నోటు పుస్తకాలు బ్యాగులు విద్యార్థులకు అందజేత**




**జడ్చర్ల : జూన్ 25 (ప్రజా జ్యోతి)** సర్కార్ బడిలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ చేయూతను అందించింది. జడ్చర్ల నియోజకవర్గ మండల పరిధిలోని గంగాపూర్ శివారులో ఉన్న స్నేహ హెచ్చరిస్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తున్న స్నేహ ఫౌండేషన్ ద్వారా గంగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతపద్ ఆధ్వర్యంలో ఆరు నుంచి పదవతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు దాదాపు 3 లక్షల రూపాయల విలువ గల నోటు పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ చేపట్టారు. ప్రాథమిక పాఠశాలలో కూడా స్కూల్ బ్యాగ్స్ , నోట్ పుస్తకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కొరరు. ప్లాంట్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న స్నేహ ఫౌండేషన్ సహకరిస్తుంది అని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ బృందం, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం మత్తు పదార్థాల నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలి: ఎస్పీ దరావత్ జానకి



**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై గురువారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్.పి.డి జానకి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్-2025లో నషా ముక్త్ భారత్ లో భాగంగా జూన్, 20వ తేదీ నుండి జూన్, 26వ తేది వరకు వారం రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టినట్లు, రేపు జూన్, 26వ తేది న ఉదయం 9 గంటలకు మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు విద్యార్థిని, విద్యార్థులతో పెద్ద సంఖ్యలో మాదకద్రవ్యాల వినియోగం, మత్తు పదార్థాల నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించాలని అన్నారు. యాంటీ డ్రగ్ కమిటీ పాఠశాలలు, కళాశాలు, మెడికల్ కాలేజీలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా ఉంటే వారిని గుర్తించాలని. పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ కాలేజీలలో మత్తు పదార్థాల నియంత్రణ పై సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలకు వస్తున్న విద్యార్థులు ఏం చేస్తున్నారో వారి తల్లిదండ్రులు గుర్తించలేరని, కానీ విద్యార్థులలో చదువులో, డ్రెస్సింగ్ విధానాన్ని బట్టి వారిలో మార్పులను ఉపాధ్యాయులు గుర్తించగలరని అన్నారు. విద్యార్థులలో మత్తు పదార్థాల బారిన పడిన వారిని గుర్తించినట్లయితే వెంటనే మాకు సమాచారం అందిస్తే మత్తు పదార్థాల నియంత్రణ కు తగిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వెల్ఫేర్ అధికారిని జరీనా బేగం, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులు వర్షాలు వరద నిర్వహణ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల్లో వర్షాలు, వరదల వలన ప్రాణ , ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని,ఆయా శాఖల అధికారులు, ఎం.పి.డి. ఓ.లు, తహశీల్దార్ లు వరద నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలపై నివేదించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు, జిల్లా అధికారులతో వరద నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.భారీ వర్షాలు,వరదల వలన గత 5 సంవత్సరం లలో, గత ఏడాది నష్టం జరిగిన ప్రాంతాలు హై రిస్క్ ప్రాంతాలు గుర్తించి ఎం.పి.డి. ఓ.లు, తహశీల్దార్ లు, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయితీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అర్.%ఎ%బి, విద్యుత్ శాఖ లు, మిషన్ భగీరథ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు లోతట్టు ప్రాంతాలు, సహాయ చర్యలు, ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఆహారం, విపత్తు స్పందన, వరద నష్టం జరుగ కుండ తీసుకున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు శాఖల వారీగా తమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నివేదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వరద నిర్వహణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాలలో హాజరు శాతం పెంచాలి



**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమా శాఖ పై జిల్లా సంక్షేమధికారి జరీనా బేగం సీడీపీవో లు సూపెర్వైసోర్స్ ల తో అమ్మ మాట అంగన్వాడీ బడి బాట పై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. మరియు అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం చేయడానికి కావలిసిన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాల లో హాజరు శాతం పెంచాలని పరిసరాల ను శుభ్రంగా ఉంచుకొని ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ బాగా నిర్వహించాలని అంగన్వాడీ కేంద్రాలు ను పారామీటర్స్ అనుగుణంగా ఏ బీ సీ గ్రేడ్ ల గా గుర్తించి అంగన్వాడీ సెంటర్స్ లో సేవలు మెరుగు పరచాలని ఆదేశాల ఇవ్వడం జరిగింది మరియు మండలప్రత్రేక అధికారులు, తహశీల్దార్ ఎంపి డిఓ లతో అంగన్వాడీ సెంటర్స్ పై దృష్టిసాదించాలి అని పేర్కొన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన కల్వకుర్తి రెండవ ఎస్సై



**కల్వకుర్తి జూన్ 25 (ప్రజా జ్యోతి):** ఓ భూ వివాదం కేసులో లంచం తీసుకుంటూ కల్వకుర్తి రెండవ ఎస్సై ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య కు చెందిన భూవివాదం కేసు రాజీ కోసం 20000 రూపాయలు డిమాండ్ చేశాడు. కాగా, రూ.10 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనలను మేరకు 10000 రూపాయలు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ కృష్ణ పట్టుకున్నారు. వెంటనే కల్వకుర్తి రెండవ ఎస్సై రాంచందర్ జీ ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరు డబ్బులు నిరోధక శాఖను ఆశ్రయించాలని డీఎస్పీ కృష్ణ సూచించారు.